విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 27, మే 2025

# రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

- ఏరులై పారుతున్న మద్యం, ప్రగతి శూన్యం
- ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి

**విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని, మద్యం ఏరులై పారుతున్నదని, ప్రగతిని మరిచారని నంద్యాల జిల్లా వైసీపీ పార్లమెంటరీ పరిశీలకురాలు, ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, వైఎస్ఆర్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నంద్యాల లోని వైసీపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన నంద్యాల జిల్లా పరిధి లోని ఏడు నియోజకవర్గాల ఇన్చార్జిలతో, మాజీ ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. వైసీపీ బలోపేతానికి, కార్యకర్తలకు మనోధైర్యాన్ని భరోసాను కల్పిస్తూ వారికి అండగా నిలబడేందుకు, భవిష్యత్తు కార్యచరణపై చర్చించారు. మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంటరీ పరిశీలకురాలు కల్పలత రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పి మోసం చేసి అధికారాన్ని చేపట్టారన్నారు. సూపర్ సిక్స్ పథకాలంటే హత్యలు, అత్యాచారాలు, అక్రమ కేసులు, దౌర్జన్యాలు, అసత్యాలు మోసాలని, వీటిని కూటమి ప్రభుత్వం నేడు అమలు చేస్తున్నదా అని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రగతి వైపు దృష్టి సారించకుండా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. వైకాపా జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సీపి ప్రభుత్వంలో పేద ప్రజలకు అమలు చేసిన ఇంటింటికి రేషన్ పంపిణీ వ్యవస్థను రద్దు చేయడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వంలో బియ్యం మాఫియాను అరికట్టాలని, మద్యం ఏరులై పారుతున్నదని బెల్ట్ షాపులను అరికట్టాలని కోరారు. ఎక్కడ చూసినా బార్లను తలపించే విధంగా బ్రాందీ షాపులు ఉన్నాయని, తద్వారా అత్యాచారాలు, హత్యలు, దౌర్జన్యాలు పేట్రేగిపోతున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత సాధించిన ప్రగతి ఏదైనా ఉందంటే ఊరుకు నాలుగు బ్రాంది షాపులు, బెల్ట్ షాపులను ఏర్పాటు చేయడం మాత్రమే అని ఎద్దేవా చేశారు. గడివేముల మండలంలో గ్రీన్ కో కంపెనీకి భూములను ఇచ్చిన వారికి నష్టపరిహారం చెల్లించే క్రమంలో రైతులను బెదిరించి అడ్వాన్స్ చెక్కులను తీసుకొని కమిషన్లకు కక్కుర్తి పడుతున్నారన్నారు. ఈ విషయంపై కమ్యూనిస్టులు ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శిల్ప చక్రపాణిరెడ్డి, శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, కాటసాని రామిరెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డి, కాటసాని రామిరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ సుధీర్,జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా తదితర నాయకులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు కర్మాగారం

# కార్మికుల తొలగింపు అన్యాయం

**విశాలాంధ్ర - నంద్యాల అర్బన్ :** విశాఖ ఉక్కు కర్మాగారంలో పనిచేసే కార్మికులను తొలగించడం అన్యాయమని ఏఐటీయూసీ నాయకులు పేర్కొన్నారు. ఇందుకు నిరసనగా సోమవారం నంద్యాల పట్టణంలోని జిల్లా కలెక్టర్ ఆఫీస్ దగ్గర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, డి. శ్రీనివాసులు, నంద్యాల జిల్లా రైతు సంఘం కార్యదర్శి డి.సోమన్నలు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని...విశాఖ ఉక్కు కార్మిక హక్కు అని అలాంటి కర్మాగారంలో కార్మికులను తొలగించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేకపోతే ఏఐటీయూసీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

**విశాలాంధ్ర - శ్రీశైలం :** శ్రీశైల క్షేత్రానికిభక్తుల తాకిడి ఎక్కువైంది ఆదివారం వేసవి సెలవులు ఉండటంతో భక్తులు దేశ నలుమూలల నుండి అధిక సంఖ్యలో శ్రీశైలం చేరుకొని పవిత్ర పాతాళగంగలో పుణ్య స్నానాలు ఆచరించి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకునేందుకు పోటీపడ్డారు. భక్తుల రద్దీ ఎక్కువ ఉండటంతో ఆలయ అధికారులు ఆలయ వేలలో మార్పులు చేశారు. సుమారు 60 వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారని అంచనా..
**మల్లన్న సేవలో సినీ హీరో అర్జున్ :** సినీ నటుడు అర్జున్ సోమవారం నాడు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. వీరిని ఆలయ అర్చకులు ఆశీర్వదించి స్వామి అమ్మ వార్ల తీర్థప్రసాదాలు అందించారు.

## అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలి

**విశాలాంధ్ర- బనగానపల్లె :** దేవుని మాన్య భూమిలో అక్రమ మైనింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆలయ అర్చకుడు కె.భాస్కరయ్య తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్య పరిష్కార వేదికలో తహసిల్దార్ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆలయ అర్చకుడు భాస్కరయ్య మాట్లాడుతూ పలుకూరు గ్రామంలో రామేశ్వర స్వామికి చెందిన సర్వే నంబర్ 308లో 4.00ఎకరాలు మాన్యం భూమిలో కొందరు వ్యక్తులు అక్రమ మైనింగ్ చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని తాహసిల్దార్‌కు వినతిపత్రం అందించినట్లు తెలిపారు.

## మహానాడుకు వేలాదిగా తరలిరండి

**విశాలాంధ్ర-అవుకు :** కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలి అని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుగాలి వెంకటరమణ నాయక్, జీసిసి డైరెక్టర్ అరుణ్ కుమార్ నాయక్‌లు అన్నారు. సోమవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టిడిపి నాయకులు, కార్యకర్తల త్యాగాల వలననే నేడు టీడీపీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. కడపలో ఈనెల 27,28,29 తేదీలలో జరిగే మహానాడు కార్యక్రమంలో భాగంగా 27వ తేదీన బూత్ ఇన్చార్జిలతో సమావేశం, 28వ తేదీన అధ్యక్షుని ఎన్నిక మరియు మంత్రులు పలు నాయకులతో తీర్మానాల సారాంశం, 29వ తేదీన కార్యకర్తలు అభిమానులతో భారీ బహిరంగ సభను నిర్వహించినట్లు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

## ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం

**విశాలాంధ్ర - కొలిమిగుండ్ల :** మండలంలోని బందార్ల పల్లి గ్రామ సమీపంలోని ప్రాచీన శైవ క్షేత్రం శ్రీ నేలబిలం మల్లేశ్వర స్వామి ఆలయంలోని అభివృద్ధి పనులకు దాత రూ.1,00,116లను విరాళం అందించాడు. సోమవారం బందార్లపల్లి గ్రామానికి చెందిన కర్ణం వీరారెడ్డి, నారాయణమ్మ కుమారుడు కి.శే వీర ప్రతాపరెడ్డి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు ఆలయ కమిటీ చైర్మన్ బాల వెంకట్ రెడ్డి, సభ్యులకు ఆలయంలో విరాళాన్ని అందజేశారు. ఉన్న కొద్దిపాటి వసతులు అక్కడికి వచ్చే భక్తులకు శుభ కార్యక్రమాలకు ఏ మాత్రం సరిపోవడం లేదు. సరైన వసతులు లేని కారణంగా ఆలయ క్షేత్రంలో జరిగే వివాహ, తిరుణాల మహోత్సవాల సందర్భంగా ఆరు బయటనే వంటలు వండుతూ వడ్డిస్తుండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల దాతల సహకారంతో నూతనంగా వంటశాల, డైనింగ్ హాల్ నిర్మాణానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. దాతలు ఇచ్చే విరాళాలతో వంటశాల రేకుల షెడ్డు,డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టారు. వీటి నిర్మాణానికి రూ.7 లక్షల కావాల్సి ఉందని మరింత మంది దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. విరాళం ఇచ్చిన దాత కర్ణం వీరారెడ్డి, నారాయణమ్మ కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ చైర్మన్ బాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అన్నయ్య,యాతం పెద్ద రామిరెడ్డి, నాగమల్లేశ్వర రెడ్డి, రాజుల పెద్ద వెంకటరెడ్డి, డాక్టర్ రఘు,లక్ష్మీకాంత రెడ్డి, దేవేంద్రుడు, యాతం చంద్రహాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి పూలే ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

**విశాలాంధ్ర-అవుకు:** ఇటీవల వెలువడిన మహాత్మ జ్యోతి పూలే గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో అవుకు విద్యార్థులు ప్రతిభను కనబరిచినట్లు అక్షర జ్యోతి గురుకుల కోచింగ్ సెంటర్ నిర్వాహకులు రమేష్,హసీనా పేర్కొన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ గత నెల 27న నిర్వహించిన మహాత్మా జ్యోతి పూలే ఫలితాల్లో నూరు మార్కులకు గాను అవుకు పట్టణానికి చెందిన గురు హర్షిత 89,అప్సాన 76, ఉల్లెమ్మ గారి మోక్షిత్ రెడ్డి 72,నిహారిక 69, ఇవాంజలి 64 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.

# దేశ సమగ్ర పరిరక్షణకై సమైక్యత యాత్ర

**వామపక్ష, ప్రజాతంత్ర, లౌకికవాదుల ఐక్యవేదిక**

**విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల :** మతసామరస్యం కాపాడాలని, దేశ సమగ్రత పరిరక్షణకై సమైక్యత యాత్ర వామపక్ష, ప్రజాతంత్ర, లౌకికవాదుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో టేక్కే మార్కెట్ యార్డ్ నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పహాల్గంలో ఉగ్ర దాడికి పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకున్నారా పట్టుకుంటే ఏం చేశారు, పాకిస్తాన్ నుండి మన దేశంలోకి 120 కిలోమీటర్ల దూరం రావడానికి ఎవరు సహాయం చేశారు, భారత్, పాకిస్తాన్ యుద్ధం ఎందుకు అంత త్వరితగతిన ముగించారని నిలదీశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కి భారత దేశ ప్రజల మనోభావాలను తాకట్టు ఎందుకు పెట్టారని, నిజాలను ప్రజలకు తెలియజేయాలని, యుద్ధం ఆపివేయడం వెనక ప్రజలకు చాలా అనుమానాలు ఉన్నాయని, వాటిని నివృత్తి చేయడం కోసం ప్రత్యేక పార్లమెంట్ సెషన్ ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, సీపీఎం పట్టణ కార్యదర్శి దర్శనం లక్ష్మణ్, ముస్లిం జేఏసీ గౌరవాధ్యక్షులు అబ్దుల్ సమద్, అబులైజ్, ఉభయ రాష్ట్రాల క్రిస్టియన్ జేఏసీ ప్రధాన కార్యదర్శి మన్నెం జానయ్య, సీపీఎం జిల్లా నాయకులు పుల్లా నరసింహులు, రత్నమయ్య, బాలవెంకట్, సీపీఎం సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు కె.మహమ్మద్ గౌస్, పి.వెంకట లింగం, కమిటీ సభ్యులు మౌలాలి, జైలాన్ తోపాటు, సీపీఐ నాయకులు శ్రీనివాసులు, భూమని శ్రీనివాసులు, సుబ్బారావు, ఉసేని, రానా, నరసింహులు, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత జాబ్ మేళా ద్వారా ఉపాధి పొందండి

**విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల :** ఉపాధి అవకాశాల కోసం యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం జాబ్ మేళా పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 3 జాబ్ మేళాలు నిర్వహించడం జరిగిందని, తద్వారా ఎంతో మంది యువత ఉపాధి పొందడం జరిగిందన్నారు. ఇంకా భవిష్యత్తులో మరిన్ని ఉపాధి అవకాశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో యువతకు కల్పించడం జరుగుతుందన్నారు. జూన్ నెల 5వ తేదీన బనగానపల్లి కెజిఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో మెగా జాబ్ మేళ నిర్వహించడం జరుగుతుందని ఈ జాబ్ మేళాకు 15 ప్రైవేటు కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. జాబ్ మేళాలో పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, బి.టెక్ (మెకానికల్), బి/డి/ఎం ఫార్మసీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. కావున జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరములకు సంబంధించి 8688651650, 9705998056 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

# కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలి

**కల్తీ విత్తనాలమ్మే వారిపై పీడీ యాక్ట్ అమలు అమలు చేయాలి**

**రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న**

**విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల :** కౌలు రైతులకు గుర్తింపుకార్డులివ్వాలని, కల్తీ విత్తనాలమ్మే వారిపై పీడీ యాక్ట్ అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి జి.సోమన్న డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సోమన్న మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో పండించే పంటలకు 90శాతం సబ్సిడీతో విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, సూక్ష్మ పోషకాలు పచ్చిరొట్ట విత్తనాలు అందించాలని, జూన్ మొదటి వారం నుండి ఖరీఫ్ ప్రారంభమవుతుందని, జిల్లాలో ఇంతవరకు పంటల వారీగా ప్రణాళికలు, క్రెడిట్ ప్రణాళికలు, విత్తన ప్రణాళికలు ప్రకటించలేదని, సబ్సిడీ విత్తనాల కోసం రైతులు ఎదురు చూస్తున్నారని, జిల్లాలో 90శాతం కౌలురైతులే వ్యవసాయం చేస్తున్నారని పేర్కొన్నారు. వీరికి ఇంతవరకు గుర్తింపు కార్డులు జారీ చేయలేదని, గ్రామసభలు నిర్వహించలేదని, దీనివల్ల కౌలురైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, అన్ని రకాల పంటల విత్తనాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని,విత్తనాల ధరలు పెరగడంతో పాటు నాణ్యత లేని విత్తనాలను బయట మార్కెట్లో విచ్చలవిడిగా అమ్ముతున్నారని పేర్కొన్నారు. పెరుగుతున్న విత్తనాల ధరలను తగ్గించి, కల్తీ, నాసిరకం విత్తనాలు నిరోధించడానికి వ్యవసాయ శాఖ తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని సోమన్న డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడుతున్న విత్తన కంపెనీలు, డీలర్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు జిలాని, బాలుడు, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధం

**విశాలాంధ్ర - వెలుగోడు :** పట్టణంలోని ఎస్‌డీపీఐ కార్యాలయంలో శ్రీశైలం అసెంబ్లీ కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎస్‌డీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ మెంబర్ హుస్సేన్ పీరా, ఎస్‌డీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అమీర్ ముల్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టం - 2025 భారత రాజ్యాంగానికి విరుద్ధమని, ఈ చట్టం ద్వారా మైనారిటీలైన ముస్లిం సమాజానికి కలిగే నష్టలను గురించి అవగాహన కల్పించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలు, అణగారిన వర్గాలకు స్వేచ్ఛ,న్యాయం, రక్షణ, సమానత్వం,భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ముందు వరుసలో ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు. ఎస్‌డీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అమీర్ ముల్లా మాట్లాడుతూ ఎస్‌డీపీఐ భారతదేశంలోని ప్రజలందరి హక్కుల కోసం పని చేస్తున్నది పార్టీ అభివృద్ధి కొరకు, దేశ రాజంగ్య రక్షణ కొరకు ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిగా పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం అసెంబ్లీ నాయకులు, బ్రాంచ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్పీఎల్ క్రికెట్ టోర్నమెంట్

**ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించిన ఫిరోజ్**

**విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల :** క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. ఈ సందర్భంగా 28వ వార్డు టీడీపీ ఇంచార్జ్, మాజీ కౌన్సిలర్ కృపాకర్, 33వ వార్డు టీడీపీ ఇంచార్జ్ జోసఫ్ ఆధ్వర్యంలో ఫారుక్ యువసేన సభ్యులు స్థానిక ఎస్పీజీ గ్రౌండ్ నందు సోమవారం ఎస్పీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ క్రీడల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలని, టోర్నమెంట్ నిర్వహణకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేసినందుకు వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గెలుపు ఓటములు సహజమని ఎవరు గెలిచినా ఎవరు ఓడినా అధైర్యపడకుండా మరల గెలవడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు. ధనరాజ్, మధు సాయి, ప్రవీణ్, 15 వార్డు టిడిపి ఇంచార్జ్ ఎబినేజర్, మాభాష, మున్నా, బేగ్,ఇమాన్యుల్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి



**విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల :** ముందస్తు నైరుతి రుతుపవనాల ప్రభావంతో అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం అధిక వర్షాలు, ఐగాట్ కోర్సు పూర్తిపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఇందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ తీగలు జారిపోవడం, మట్టి మిద్దెలు కూలిపోవడం వల్ల ప్రాణా నష్టం సంభవించే అవకాశం ఉందని సంబంధిత అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టి ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో చెత్తాచెదారం ఎక్కడికక్కడ పేరుకుపోయి అపరిశుభ్రంగా ఉన్నాయని పరిశుభ్రం చేసేందుకు ఈఓఆర్డిలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, పారిశుధ్య సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహిస్తామని సిబ్బంది అందరూ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఈఓ, డిపిఓ, డిఎల్డిఓలను కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐగాట్ కర్మయోగి యాప్‌లో అందిస్తున్న వివిధ కోర్సుల ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోం దన్నారు. ఈ మిషన్ కర్మయోగి ద్వారా ప్రభుత్వ సిబ్బంది సామర్థ్యాలను పెంపొందించడం, నైపుణ్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా రూపొందించడం జరిగిందన్నారు. ఈ యాప్‌లో చాలా రకాల కోర్సులను అందించడం జరుగుతోందని, అందులో 3తప్పనిసరి కోర్సులను ప్రభుత్వ ఉద్యోగులు ఉత్తీర్ణత సాధించాలని తద్వారా సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.

## బాబోయ్.. చిత్తడి..చిత్తడే

**విశాలాంధ్ర - రుద్రవరం :** మండల కేంద్రంలోని సంత మార్కెట్లో సోమవారం కురిసిన వర్షానికి సంత మార్కెట్ చిత్తడి చిత్తడిగా మారింది. సోమవారం స్థానిక సంత మార్కెట్లో ప్రతి సోమవారం జరిగే వారపు సంతకు చుట్టుపక్కల గ్రామస్తులు వేలాదిగా కూరగాయలను, నిత్యవసర సరుకులను కొనేందుకు వస్తుంటారు. ఈ క్రమంలో సోమవారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి సంత మార్కెట్ ప్రాంగణం అంతా చిత్తడి చిత్తడిగా మారింది. సంతకు వచ్చిన వేలాదిమంది ప్రజలు ఎన్నో అవస్థలు పడుతూ గొడుగుల సహాయంతో కూరగాయలను కొనేందుకు వచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

**విశాలాంధ్ర-వెలుగోడు :** వెలుగోడు మండలం బోయరే వుల గ్రామానికి చెందిన వృద్ధుడు రోడ్డు ప్రమాదంలో మరణించిన సంఘటన సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శాబోలు నరసింహుడు (70) బోయరేవుల బస్ స్టాండ్ దగ్గర రోడ్ కు ఎడమ వైపు నడుచుకుంటూ వస్తుండగా ఏపి 21ఏ ఎల్ 7677 నంబర్ గల కారు, దాని డ్రైవర్ జంబి రాజేంద్ర అతివేగముగా, అజాగ్రత్తగా నడుపుకుంటు వచ్చి వెనకవైపు నుండి డీ కొట్టాడు. తలకి బలమైన రక్తగాయము కాగ అతనిని 108 అంబులెన్స్ నందు చికిత్స నిమిత్తం వెలుగోడు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా అప్పటికే మరణించి నట్లు వెలుగోడు ఏ ఎస్ ఐ హుస్సేన్ తెలిపారు. పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి నట్లు చెప్పారు.

## ఎత్తిపోతల పథకం మంజూరు చేయాలి

**విశాలాంధ్ర - మిడుతూరు :** మిడుతూరు మండలానికి ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయాలని సీపీఎంఎల్ (లిబరేషన్), ఎం సీపీఐ(యు), సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సీపీయు ఎస్ఐ పార్టీలు సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ నందికొట్కూర్ నియోజకవర్గం చుట్టూ నీరు ఉన్న ఈ ప్రాంత రైతులు సాగు నీరు వినియోగించుకునే పరిస్థితి లేదన్నారు. మిడుతూరు మండలంలోని రైతులు మెట్ట సాగుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, అలగనూరు రిజర్వాయర్, హంద్రీ నీవా సుజల స్రవంతి ద్వారా రైతాంగానికి సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఈ ప్రాంతానికి సాగునీరు అందిస్తామని ప్రగల్భాలు పలుకుతారని, అధికారం చేపట్టాక హామీలను విస్మరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా మండలానికి ఎత్తిపోతల పథకం మంజూరు చేయాలని కోరారు. అనంతరం తహశీల్దార్ శ్రీనివాసులకు సమస్యతో కూడిన వినతిపత్రం అందజేశారు. సీపీఐ యూత్ జిల్లా కన్వీనర్ లాజరస్, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు నవీన్, వామపక్ష నాయకులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రతిష్ట..

**విశాలాంధ్ర - వెలుగోడు :** మండలంలోని గుంతకంధాల గ్రామంలో గోపాలస్వామి ఆలయ ప్రతిష్ట పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సోమవారం ప్రతిష్ట మొదటి రోజు గణపతి పూజ, పుణ్యాహవాచనం, సంకల్పము, యాగశాల ప్రవేశము, గోపూజ, మండల పడిపూజ, ద్వారా తోరణా పూజ, దీక్ష వస్త్రధారణ, ఆచార్యాది రుత్వింగ సవరణ నవగ్రహ కలిశ స్థాపనం, మొదలగు క్రతులను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీశైలం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## పుల్లయ్య కుటుంబాన్ని ఆదుకుంటాం

**విశాలాంధ్ర - చాగలమర్రి :** అనారోగ్యంతో నంద్యాల ప్రభుత్వం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందిన శెట్టివీడు గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి భర్త ఎర్రోళ్ల పుల్లయ్య(48) కుటుంబాన్ని అండగా ఉంటామని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో వాచ్మెన్ విధులు నిర్వహిస్తూ, గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ మృతి చెందిన పుల్లయ్య మరణ వార్త సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే సోమవారం శెట్టివీడు గ్రామానికి చేరుకొని పుల్లయ్య మృత దేహంపై పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి వెంకటరమణ, గణేష్‌రెడ్డి, సర్పంచ్ గోవిందయ్య, నాయకులు బచ్చు సుబ్రమణ్యం. మనోహర్రెడ్డి. బాబు, రమణారెడ్డి, షేక్.చిన్నభికారి,మహబూబ్‌భాష తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 27, మే 2025



## నిర్ణీత గడువులోగా పరిష్కారం చేయాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: పీజీఆర్ ఎస్‌లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారం చేయాలని, ఏ ఒక్క అర్జీ పరిష్కారంలో గడువు దాట కూడదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సున యన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారం చేయాలని, బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకూడదని చెప్పి నప్పటికి సర్వే శాఖలో 2 ఫిర్యాదులు బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్ళాయని, సంబంధిత సర్వేయర్లను సస్పెండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జాయింట్ కల క్టర్‌కి సూచించారు. అధికారులు వారం రోజులు అర్జీలను చూడకుండా ఉంటే, వారికి మెమోలు జారీ చేయాలని, తదుపరి డిసిప్లనరీ యాక్షన్ తీసుకోవాలని కలెక్టర్ డీఆర్ఓను ఆదేశించారు. అర్జీలు చూడకుండా ఉన్న శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించి, తగిన చర్యలు తీసుకోకవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీవోలను ఆదేశించారు. డిఆర్ఓ సి.వెంకట నారా యణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్, హౌసింగ్ పీడీ చిరంజీవి పాల్గొన్నారు.

## సబ్సిడీపై రైతులకు విత్తనాలు ఇవ్వాలి : ఏపీ రైతు సంఘం

విశాలాంధ్ర - కర్నూలు: ముందస్తుగా వర్షాలు కూరుస్తున్నందున రైతులకు 90 శాతం సబ్సిడీపై విత్తనాలు ప్రభుత్వం పంపిణీ చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం డిమాండ్ చేశారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కె.జగన్నాథం మాట్లాడుతూ ఈ ఏడాది రైతులకు సబ్సిడీ విత్తనాలు ఇచ్చే విషయంలో ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. వ్యవసాయ అధికారులు అడిగితే గతేడాది విత్తనాల కంపెనీకి ఇవ్వాల్సిన రూ.500 కోట్ల బకాయి డబ్బులు చెల్లించలేదని, విత్తనాలు సరఫరా చేసే కంపెనీలు, ఏజెంట్లు సరఫరా చేయడం లేదన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయి, బయట మార్కెట్లో ఎక్కువ ధరకు డబ్బులు పెట్టి విత్తనాలు కొనుగోలు చేస్తున్నారన్నారు. రైతులకు అన్ని రకాల ఆదుకుంటామని, రైతుల న్యాయం చేస్తామని, తమది రైతు ప్రభుత్వమని, రైతుల పక్షాన నిలబడతామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల నోట్లో మట్టి కొడుతున్నారన్నారు. అన్నదాత సుఖీభవ పేరుతో ప్రతి రైతు అకౌంట్లో రూ.20 వేలు జమ చేస్తామని చెప్పి ఇంతవరకు రైతులకు పెట్టుబడి సహాయం ఇవ్వలేదన్నారు. పొగాకు కొనుగోలు ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేస్తామని చెప్పిన వారు పొగకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని పొగాకు పంట పండించిన రైతులు పొగాకు అమ్ముకోలేక అప్పులపాలై దిగాలుగా కూర్చున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు పొగాకు కంపెనీలతో మాట్లాడి తక్షణమే కొనుగోలు చేయాలని ఆదేశించిన మంత్రి మాట ఎవరు లెక్కబెట్టలేదన్నారు. తక్షణమే సబ్సిడీ విత్తనాలు 90 శాతంపై అన్ని రకాల విత్తనాలు రైతుల సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు సోమన్న సిపిఐ నగర్ నాయకులు రైతు సంఘం నాయకులు బాబయ్య రబియా సురేష్, రామాంజనేయ గౌడ్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మే దుకాణాలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - దేవన కొండ: నాణ్యమైన విత్తనాలు ఎరువులు 90 శాతం సబ్సిడీతో రైతాంగానికి పంపిణీ చేయాలని ఏపీ రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై.కండప్ప, సిపిఐ మండల కార్యదర్శి ఎం.నరసరావులు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ముందు రైతులతో కలిసి అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాటా డుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నప్పటికీ ఇప్పటివరకు విత్త నాలు, ఎరువులు రైతులకు పంపిణీ కోసం సిద్ధం చేసిన దాఖలాలు కనిపించడం లేదన్నారు. రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, రైతు సంఘం నాయకులు ప్రసాద్, శేఖర్, కృష్ణ, రఫీ, అనుమప్ప, దుబ్బన్న, రవి, నల్లారెడ్డి, మద్దిలేటి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్షల్లో ఇద్దరు డీబార్

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాలలో నాలుగో సెమిస్టర్ పరీక్షల కోసం 7112 దరఖాస్తు చేసుకోగా, 6414 పరీక్షలు రాసినట్లు తెలిపారు. ఇద్దరు డీబార్ అయినట్లు తెలిపారు. ఎగ్జామినేషన్ అధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణలో పకడ్బందీగా ఏర్పాటు చేశామన్నారు. ఇద్దరిని మాల్‌ప్రాక్టీస్ కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## పదోన్నతులు సక్రమంగా పాటించాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: హెడ్మాస్టర్ గ్రేడ్-2 ప్రమోషన్ ఎస్సీ వర్గీకరణ ప్రకారం గ్రేడ్-1 నందు ఏర్పడిన ఖాళీలు గ్రూప్-2కు కేటాయించాలని కర్నూలు తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.బజారన్న కోరారు. సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జీవో ఎంఎస్ నెంబర్ 46 ప్రకారం గ్రేడ్-1 నందు క్యాండిడేట్ అవైలబుల్‌గా లేనట్లయితే గ్రూప్-2కు ఫార్వర్డ్ చేయుటకు జీవో 46 అనుమతించినందున హెడ్మాస్టర్ గ్రేడ్-2 ప్రమోషన్‌లో గ్రేట్ వన్ నందు ఏర్పడిన ఖాళీలు క్యారియర్ ఫార్వర్డ్ చేసి, గ్రూప్-2 వారికి కేటాయిచాలని కోరారు. ప్రధాన కార్యదర్శి సుభాన్ సింగ్, బీఎండీ హుస్సేన్, లింగన్న పాల్గొన్నారు.

## పబ్లిక్ పరీక్షలకు 1265 గైర్హాజరయ్యారు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: జిల్లాలో ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్, రెగ్యులర్ పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు కొరకు మొత్తం 4962 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 3697 మంది పరీక్షకు హాజరయ్యారని, 1265 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.సామేల్‌పాల్ శుక్రవారం తెలిపారు.

## ఆలూరు కేజీబీవీలో సీట్లు భర్తీ

విశాలాంధ్ర -ఆలూరు: ఆలూరు కేజీబీవీలో సీట్లన్నీ భర్తీ అయినట్లు సోమవారం ప్రిన్సిపల్ సుహాసిని తెలిపారు. సోమవారం ఆమె పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, విద్యార్థులు ఆన్లైన్లో చేసుకున్న దరఖాసులను ఉన్నతాధికారులు పరిశీలించి నిబంధనల మేరకు 6 తరగతిలో 40 సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీ 36 సీట్లు భర్తీ చేశారన్నారు. మిగిలిన నాలుగు సీట్లు రెండో దశ భర్తీ చేస్తున్నట్లు చెప్పింది. సీటు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు ఫోన్ నెంబర్లకు కాల్ చేసి సమాచారం ఇచ్చామన్నారు. విద్యాలయంలోని నోటీసు బోర్డులో వివరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే సీటు పొందిన విద్యార్థుల డిక్లరేషన్ ఫారంతో పాటు ధ్రుపత్రాలను సమర్పించాలాని తెలిపారు.

## నందవరం కేజీబీవీ స్కూలు నందు సీట్లు భర్తీ

విశాలాంధ్ర - నందవరం: నందవరంలోని కేజీబీవీ స్కూల్‌లో సీట్లు పూర్తిగా భర్తీ అయ్యాయని ప్రిన్సిపాల్ శైలజ అన్నారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. గత నెలలో కేజీబీవీ స్కూల్ ప్రవేశానికి విద్యార్థులు ఆన్లైన్ ద్వారా ఆరో తరగతికి దరఖాస్తు చేసుకోవాలని తెలపడం జరిగిందని, వాటిలో 40 సీట్లు, ఇతర తరగతి సీట్లు పూర్తిగా భర్తీ కావడం జరిగిందన్నారు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్‌లో 19 సీట్లు ఖాళీలు ఉన్నాయని, విద్యార్థులు ఆఫ్ లైన్ ద్వారా స్కూల్ దగ్గరికు వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## గిరిజన వర్గాల అభివృద్ధికి ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: గిరిజన వర్గాల సామాజిక, ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా దేశంలోని 549 జిల్లాల్లోని 63,843 గిరిజన గ్రామాలను మార్చడం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 500 లేదా అంత కంటే ఎక్కువ జనాభా కలిగిన, కనీసం 50శాతం గిరిజన నివాసితులు కలిగిన జిల్లాల్లోని గ్రామాలలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం ఈ పథకం లక్ష్యం అన్నారు. జిల్లాలో ఏడు గ్రామాలను ఈ పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పత్తికొండ: పట్టణం లోని ఆంధ్రప్రదేశ్ బాలుర గురు కుల పాఠశాలలో గత కొన్నేళ్లుగా విద్యార్థులు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రామాంజనేయులు నాయక్, సిబ్బందితో కలిసి స్థానిక ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబును తమ పాఠ శాలలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కరించాలని విన్నవించగా స్పందించిన ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు తమ సొంత నిధులు వెచ్చించి, బోరు వేయించడం జరిగింది. తాగునీటి సమస్య పరిష్కారానికి కృషిచేసిన ఎమ్మెల్యేకు పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## 27 నుండి 31 వరకు యోగాపై శిక్షణ

విశాలాంధ్ర - సి.బెళగల్: ఈ నెల 27 నుండి 31వ తేదీ వరకు యోగాపై భార్గవ రాయల్ స్కూల్లో శిక్షణ తరగతులు ఉంటాయని ఎంపీడీఓ రాణెమ్మ అన్నారు. ఈ నెల 21 నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వచ్చే నెల 20 వరకు గ్రామాల్లో యోగాపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరూ యోగా చేయటం వలన ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఆమె సూచించారు. ఈ నెల 31వ తేదీ వరకు ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని భార్గవ రాయల్ స్కూల్ నందు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంలో శిక్షణ తీసుకొని, గ్రామస్థాయిలో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించి, యోగాంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సూచించారు.

## గృహాలను పునఃప్రారంభించాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: నగరంలో చిన్న పిల్లలు చదువుకునేకి ఒకటి నుండి పది వరకు ఎస్సీ, బీసీ, బాలుర వసతి గృహాలను తిరిగి ప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న డిమాండ్ చేశారు. కర్నూలు నగర సమితి ఆధ్వర్యంలో సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో చిన్న పిల్లలు చదువుకు నేందుకు హాస్టల్ లేకపోవడం బాధాకరమైన విషయమన్నారు. గతంలో బీ క్యాంప్‌లో బీసీ, ఎస్సీ, డీఎన్టీ హాస్టళ్లు ఉండేవని, అక్కడి గదులు సరిగ్గా లేవంటూ, త్వరలో ప్రారంభిస్తామని చెప్పి, గాలికి వదిలేశార న్నారు. తక్షణమే ఒకటి నుండి పదో తగరతి వరకు వసతి గృహాలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి అశోక్, నగర నాయకులు మల్లేష్, రాజు, విక్రమ్ పాల్గొన్నారు.

## మహానాడును విజయవంతం చేయండి

విశాలాంధ్ర -వెల్దుర్తి: నేటి నుంచి జరగనున్న మహానాడు 27, 28, 29 తేదీలలో కడపలో జరిగే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ, సీనియర్ టీడీపీ నాయకులు ఎల్ఈ జ్ఞానేశ్వర్ గౌడ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని స్వగృహంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగే మహానాడు కార్యక్రమంలో జరుపుకోవడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ మహానాడు కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త హాజరై మహా మేధావులు పార్టీ ప్రయోజనాల గురించి ప్రభుత్వ పథకాలు పార్టీ ఆవిర్భావం, తదితర కార్యక్రమాల అంశాలపై జరుగుతున్న మహానాడుకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు జయరాముడు, వెంకటేశ్వర్లు, గుంటుపల్లి వెంకటేష్, ఆనంద్, వడ్డెర సంఘం అధ్యక్షులు వడ్డె మహేష్ బాబు, బ్యాండ్ మద్దిలేటి, గోపాల్, బింగు దొడ్డి మల్లికార్జున, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర- చిప్పగిరి: రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు మంజూరు చేసిన గృహ నిర్మాణ పనులను పూర్తి చేయాలని లబ్ధిదారులకు మండల హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ తెలియజేశారు. సోమవారం మండల పరిధిలోని నంచర్ల గ్రామం నందు ఆయన పర్యటించారు. సందర్భంగా మండల హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు మంజూరు చేసిన గృహ నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలని నిర్మాణాలను పూర్తిచేసేందుకు అదనముగా లబ్ధిదారులకు రూ.50 వేల మంజూరు చేస్తుందన్నారు. లబ్ధిదారులు జూన్ 10 లోపు గృహ నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులలో లబ్ధిదారులకు ఏ సమస్యలు వచ్చిన హౌసింగ్ అధికారుల దృష్టికి తీసుకొని వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ గృహాలు మంజూరు అయిన లబ్ధిదారులు నిర్మాణాలు ఏ దశలో ఉన్నప్పటికీ పూర్తి చేయాల్సిందేనన్నారు.

## సేవాకార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగిస్తున్నాం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: శిల్పా సేవాసమితి ద్వారా గత 15 ఏళ్ల నుండి భగవంతుని, ప్రజల ఆశీర్వాదాలతో నిరంతరాయంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. పేదింటి మహిళల ఉపాధి కల్పనకు తమ వంతుగా చేస్తున్న సేవాకార్యమాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన కోరారు. సోమవారం స్థానిక శిల్పా సేవాసమితి కార్యాలయంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ఆధ్వర్యంలో 180 మంది లబ్ధిదారులకు 26లక్షల 20వేల రూపాయల విలువగల చెక్‌లను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ పేదింటి మహిళలకు ఉపాధి కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను చేపడుతూ నేటికి 8వేల మంది మహిళలకు ఉచితంగా వివిధ ఉపాధి రంగాలలో శిక్షణ అందించా మన్నారు. రాష్ట్రంలో నిర్వహిస్తున్న కో- ఆపరేటివ్ బ్యాంక్‌లలో నూటికి వందశాతం రుణాల రికవరీ చేసిన ఏకైక సంస్థగా గుర్తింపు కలిగినదని, అందుకు శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ సిబ్బంది కృషి, లబ్ధిదారులైన మహిళల క్రమశిక్షణ, నిబద్ధత మాత్రమేనన్నారు. భవిష్యత్తులో పేద మహిళలను మరింత అభివృద్ధిలోకి తీసుకురావాడానికి కృషిచేస్తున్నామని, అందుకు వారి సలహాలను, అభిప్రాయాలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అతిథులుగా ఎంపీపీ శెట్టి ప్రభాకర్, కౌన్సిలర్ చంద్రశేఖర్, వైఎస్సార్సీపీ నాయకుడు శ్రీరాములు, మాబాషా, శివ నాగిరెడ్డి, మహిళా సహకార్ బ్యాంక్ మేనేజర్ హరిలీల, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## విశాఖ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలని, తొలగించిన 45 మంది కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పీఎస్ రాధాకృష్ణ డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కుకు సొంత ఘనులు ఏర్పాటు చేయాలనే ప్రధాన డిమాండ్లతో ఈ నెల 20 తేదీ నుండి చేస్తున్న కార్మిక కార్మికుల సమ్మెకు మద్దతుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కార్మిక ప్రజా సంఘాల ధర్నా ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్ర శేఖర్, సీఐటీయూ నగర కార్యదర్శి సాయిబాబా అధ్యక్షతన జరిగింది. ఈ ధర్నానుదేశించి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పీఎస్ రాధాకృష్ణ మాట్లాడుతూ 32 మంది బలిదానాలతో విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు అనే ఉద్యమంతో ఏర్పాటైన విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయరాదని, ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపుతామని ఎన్నికల ముందు వాగ్దానం చేసి ఎన్నికల తర్వాత దానిని పట్టించుకోవడంలేదన్నారు. ఏఐయూటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం.నాగన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు భాస్కర్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ 8 నెలల జీతాలు చెల్లించి, తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, జిల్లా సహాయ కార్యదర్శి దంబోళం శ్రీనివాసరావు ఏఐటీయూసీ నాయకులు నల్లన, రాము, నాగరాజు అబ్బాసు, జయరామిరెడ్డి, కుమార్, సీఐటీయూ నాయకులు విజయ్, రాముడు మహిళా సమైక్య నాయకురాలు అలివేలమ్మ, రవి, ఐఎఫ్‌టీయూ నాయకులు సురేష్, నాయక్, రాజు పాల్గొన్నారు.

## జీవితంలో యోగా భాగం కావాలి : జేసీ

విశాలాంధ్ర - ఓర్వకల్లు: మనిషి జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని, యోగా చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య అన్నారు. సోమవారం ఉదయం యోగాంధ్ర క్యాంపెయిన్‌లో భాగంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండలం సోమయాజులపల్లి గ్రామం బ్రహ్మ కుమారి మ్యూజియంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 21న విశాఖపట్నంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్‌ను నెల రోజులపాటు యోగా కార్యక్రమాలను నిర్వహించుకున్నారన్నారు. కర్నూలు ఆర్డీఓ సందీప్, జిల్లా పర్యాటక శాఖ అధికారి విజయ, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, ఎంపీడీఓ, తహశీల్దార్, రాష్ట్ర యోగా సంఘం కార్య దర్శి అవినాష్ శెట్టి, తహసీల్దార్ విద్యాసాగర్ ఎంపీ డీఓ శ్రీనివాసులు ఈఓఆర్డి సుబ్బారాయుడు బ్రహ్మ కుమారీలు, యోగా భ్యాసకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పత్తికొండ: పాలు, గుడ్లు, చిక్కిల ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని ప్రోగ్రెసివ్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పా గంటి రాజు, సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శివ ప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం సీడీపీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రంగనాథ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలు, గుడ్లు, చిక్కి ఏజెన్సీ నిర్వాహకులు టెండర్ నిబంధనలు పాటించడం లేదన్నారు. అంగన్వాడీలకు సరఫరా చేసే కోడిగుడ్ల పరిమాణం తక్కువగా ఉన్నాయని, గడ్డలు కట్టిన పాల ప్యాకెట్స్, ఎక్స్పైర్ అయిపోయిన చిక్కిలు పంపిణీ చేస్తూ నాణ్యత ప్రమాణాలను ఏమాత్రం పాటించడం లేదన్నారు. సంబంధిత అధికారులు ఏజెన్సీలపై చర్యలు తీసుకొని నాణ్యతతో కూడిన కోడిగుడ్లు, పాలు, చిక్కి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మారుతి, రమేష్, వినోద్, వైష్ణవ పాల్గొన్నారు.

## సాంకేతిక లోపాలతో ఉపాధ్యాయులకు తప్పని ఇక్కట్లు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆన్‌లైన్ బదిలీల్లో ఏర్పడ్డ సాంకేతిక లోపాలతో ఉపాధ్యాయులకు ఇక్కట్లు తప్పడం లేదని ఎస్టీయూ నాయకులు అన్నారు. సోమవారం నంద్యాల ఎస్టీయు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.మౌలాలి, ఎం.ఆజాంబేగ్‌లు మాట్లాడుతూ ఆన్‌లైన్ బదిలీల విధానంలో ఏర్పడ్డ సాంకేతిక లోపాలను ఏమాత్రం సరి చేయకుండా ఉపాధ్యా యులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. జిల్లా వ్యాప్తంగా వెబ్ సైట్‌లోని సాంకేతిక లోపాల కారణంగా చివరి తేదీ వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కార్యాలయం ఇంచార్జ్ సుబ్బయ్య, ఎస్టియు నాయకులు చెన్నకేశవులు, పురుషోత్తం రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్, బసవరాజు, మునీర్ అహ్మద్, వేణుగోపాల్, రామాంజ నేయ రెడ్డి వెంకటేశ్వరరావు, సంతోష్ పాల్గొన్నారు.

## బెస్ట్ ప్రొఫెషనల్ డాక్టర్స్ అవార్డు అందుకున్నశివ బాలిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నంద్యాలకు చెందిన ఫిజియో, మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ శివ బాలిరెడ్డి కాటసాని, వైద్య, విద్య, మనో వైజ్ఞానిక శాస్త్ర, వ్యక్తిత్వ వికాస రంగాల్లో చేసిన కృషికి ముంబాయ్‌కి చెంది న అంతర్జాతీయ సంస్థ మోటి వేషనల్ విషనరీ లీడింగ్ అవార్డ్స్ వారు జాతీయ స్థాయి లో భారతజ్యోతి బెస్ట్ ప్రొఫెషనల్ డాక్టర్స్ అవార్డు 2025 ప్రధానం చేశారు. ఈ నెల 25న హైదరాబాద్‌లోని హోటల్ బెస్ట్ వెస్ట్రన్ అశోక కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో అంతర్జాతీయ విద్యావేత్త డాక్టర్ జోసెఫ్, మోటివేషనల్ విషనరీ లీడింగ్ అవార్డ్స్ సంస్థకు చెందిన కోఆర్డినేటర్ ఎస్.అమోల్ ఈ అవార్డును అందజేశారు.

## ఇళ్ల స్థలాలు మంజూరు చేసే వరకు పోరాటం ఆగదు

విశాలాంధ్ర - నందికొట్కూరు : రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసేంత వరకు సీపీఐగా ప్రజల తరఫున పోరాడుతామని సీపీఐ నంద్యాల జిల్లా కార్యవర్గసభ్యులు రఘురామ్మూర్తి, నందికొ ట్కూరు పట్టణ కార్యదర్శి శ్రీనివా సులు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రజితలు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర కేబినెట్లో తీర్మానం చేసిన నేపథ్యంలో అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అనేకమంది ఇల్లులేని పేద ప్రజలు ఉన్నారని, వారికి సీపీఐ అండగా ఉంటుందన్నారు. సీపీఐ నాయకులు దినేష్, బాబురావు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర - కర్నూలు : వాతావరణ శాఖ సూచనల ప్రకారం నైరుతి రుతుపవనాలు ప్రవేశించిన సందర్భంగా రాగల నాలుగు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సోమవారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అన్ని శాఖల అధికా రులు అప్రమత్తంగా ఉండాలని ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల శాఖల అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు తగు జాగ్ర త్తలు తెలియజేస్తూ నష్టం కలగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. హెూర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాల వద్ద నిలిచి ఉండరాదని కలెక్టర్ ప్రజలకు సూచించారు.

## క్రీడాభివృద్ధికి తోడ్పాటు అందిస్తాం : మాజీ ఎంపీ

విశాలాంధ్ర - కర్నూలు : ఉమ్మడి కర్నూలు జిల్లా టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కిడ్స్ వరల్డ్‌లోని కొనిజేటి రోశయ్య కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు టైక్వాండో క్రీడ అని, ప్రత్యర్థుల నుండి కాపాడుకునేందుకు ఈ విద్య దోహద పడుతుందన్నారు. దేశాన్ని కాపాడే శక్తి భావి భారత పౌరులైన నేటి బాలల్లో ఉందని, అలాంటి వారు ఇలాంటి విద్యను నేర్చుకొని భారత ఖ్యాతిని విస్తరింప చేయాలని తెలిపారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించే వారికి మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. క్రీడల నిర్వహణకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలి పారు. విద్యార్థులు టైక్వాండో లాంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందడం వల్ల ఏకాగ్రత పెరుగుతుందని, ప్రత్యర్థుల నుంచి తమను తాము రక్షించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొని దేశాన్ని రక్షించే సైనికులుగా ఎదగాలని ఆయన కోరారు. విద్యార్థులు రొటీన్ కోర్సులను కాకుండా ఉద్యోగ ఉపాధి అవకాశాలు త్వరగా లభించే కోర్సులకు ప్రాధాన్యత ఇచ్చి చదువుకోవాలని సూచించారు. ముఖ్యంగా టెక్నికల్ కోర్సులు చదవడం వల్ల ఉద్యోగ అవకాశాలు త్వరగా వస్తాయని చెప్పారు. అనంతరం ప్రముఖ న్యాయవాది ఎం.శ్రీధర్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి జి.శ్రీని వాసులు, కర్నూలు టైక్వాండో ఇంచార్జ్ సతీష్ బాబు తదితరులు మాట్లాడుతూ కర్నూలు నగరంలో క్రీడల అభివృద్ధికి రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఆయన తనయుడు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ అందిస్తున్న సహకారం మరువలేనిదని చెప్పారు. కార్యక్రమంలో నంద్యాల ఇంచార్జ్ మాజిత్, టైక్వాండో మాస్టర్స్ వీరేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.